© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024

## మేష రాశి

అశ్వని 4 పాదములు ; భరణి 4 పాదములు; కృత్తిక 1వ పాదము

ఆదాయం :- 8, వ్యయం :- 14,
రాజపూజ్యం :- 4 అవమానం:- 3


ఈ రాశి వారికి ఈ సంవత్సరము అనుకూల ఫలితము నిచ్చును. ఆర్థిక విషయములందు ప్రగతి సాధింతురు. వ్యవహార విజయము పొందుదురు. అనుకోని ఆటంకములు, ఖర్చులు వచ్చినను సమర్ధవంతముగా అధిగమింతురు. కుటుంబములో సమస్యలను పరస్పర సహకారముతో పరిష్కరించుకొని మనశ్శాంతి పొందుదురు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులందు ఉన్నత స్థితి కలిగి ఉందురు. వ్యవసాయము లభించును. కంప్యూటర్ రంగము రాణించును. విద్యార్థులు శ్రమకు తగిన ఫలితము పొందగలరు. కళాకారులకు ప్రోత్సాహ ముండును. ఫైనాన్స్ రంగము వృద్ధిలో వుండును. రాజకీయముగా ప్రజల విశ్వాసము పొందవలసి ఉండును. స్వతంత్ర వృత్తుల వారికి ఆదాయము సామాన్యము.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024



## వృషభరాశి

కృత్తి 2,3,4 పా రోహిణి 4 పాదములు
మృగ 1,2 పా

ఆదాయం :- 2, వ్యయం :- 8,
రాజపూజ్యం :- 7 అవమానం:- 3.

ఈ రాశివారికి ఈ సంవత్సరము సామాన్యముగా ఉండును. వృత్తి, ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాదు లందు జాగ్రత్త అవసరము. చేయు ప్రయత్నములు కలిసిరావు. ఆర్థిక సమస్యలు, మనోవ్యాకులత శరీర శ్రమ కలుగును. ఆప్తుల సహకారము పొందగలరు. శుభకార్య ప్రయత్నములు ఫలించును. పరోపకారము పుణ్యకార్యాచరణ వలన ఆత్మ సంతృప్తి పొందగలరు. వృత్తి, ఉద్యోగాదులందు మార్పులుండును. వ్యవసాయము కలసి వచ్చును. విద్యార్థులు మంచి సాధన వల్ల ఉత్తమ ఫలితము పొందగలరు. నూతన ప్రయత్నములు కలిసి వచ్చును. రాజకీయోన్నతి పొందగలరు. స్వతంత్ర వృత్తుల వారికి, కళాకారులకు ప్రోత్సాహకరముగా వుండును. కంప్యూటర్, ఫైనాన్స్ రంగములలో మంచి ఫలితములుండును. అన్ని రకముల వృత్తుల వారు అనుకూల ఫలితములతో పాటు సంఘ గౌరవము పొందగలరు.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024



## మిథునరాశి

మృగ 3,4 పా, ఆర్ద్ర 1,2,3,4 పా, పున 1,2,3 పా

**ఆదాయం :- 5, వ్యయం :- 5,**
**రాజపూజ్యం :- 3 అవమానం:- 6.**

ఈ రాశి వారికి ఈ సంవత్సరము సామాన్యముగా ఉండును. వృత్తి,ఉద్యోగ, వ్యాపారాదులందు జాగ్రత్త అవసరము. చేయు ప్రయత్నములు కలిసిరావు. ఆర్థిక సమస్యలు, మనోవ్యాకులత, శరీర శ్రమ కల్గును. బంధు మిత్రుల సహకారము పొందగలరు. వ్యవసాయము సామాన్యముగా ఉండును. అన్ని రకముల వ్యాపారములందు ఆదాయము సామాన్యము. కళాకారులకు, స్వతంత్ర వృత్తుల వారికి ఆశించిన ఫలితములందవు. ఉన్నతమైన వృత్తులలో ఉన్నవారికి సమర్థతకు తగ్గ రాణింపు ఉండదు. రాజకీయములలో స్వార్థపరులై ఉందురు. విద్యార్థులు రాణించు అవకాశము కలదు. కంప్యూటర్ రంగము ఉన్నత స్థితిలో ఉండును. ఫైనాన్స్ రంగములో ఒడిదుడుకులుండును. ఆరోగ్య సమస్యలు ఏర్పడును. తలపెట్టిన పనులు ఆశించిన ఫలితము నీయవు.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2024

## కర్కాటక రాశి

పునర్వసు 4వ పా, పుష్యమి 1,2,3,4 పా
ఆశ్రేష 4 పాదములు

ఆదాయం :- 14, వ్యయం :- 2,
రాజపూజ్యం :- 6 అవమానం:- 6

ఈ సంవత్సరం ఈ రాశి వారికి ఆశాజనకంగా ఉంటుంది. అనవసర వ్యయ ప్రయాసలు వ్యవహార విషయములలో తీవ్ర జాప్యము ఉండును. అనారోగ్య సమస్యలు, ప్రమాదములు సంభవించు అవకాశము కలదు. వృత్తి ఉద్యోగాదులందు శ్రమ అధికమై, అధికారుల వల్ల ఇబ్బందు లెదుర్కొందురు. ఆర్థికపరముగ సంతృప్తిగ ఉండును. సమస్యల పరిష్కారములలో ఆప్తుల సహకారముండును. వ్యవసాయ రంగము కొంత నిరాశను కల్గించును. వ్యాపారాభివృద్ధి ఉండును. విద్యార్థులు అధిక శ్రమ చేయవలెను. ఫైనాన్స్ రంగము కొంత ఆటుపోటులకు లోనగును. స్వతంత్ర వృత్తుల వారు, కళాకారులు సమస్యలను ఎదుర్కొందురు. రాజకీయముగా బాగుండును. కంప్యూటర్ రంగములో ఆశించిన ఫలితములుండును. నూతన పరిచయములతో అప్రమత్తత అవసరము. అభివృద్ధికై నిరంతర కృషి చేయవలెను.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

RASI PHALALU 2024

## సింహరాశి

మఘ 1,2,3,4 పా, పుబ్బ 1,2,3,4 పా
ఉత్తర 1వ పా

ఆదాయం :- 2, వ్యయం :- 11,
రాజపూజ్యం :- 2 అవమానం:- 2.

ఈ సంవత్సరము ఈ రాశి వారికి శుభా శుభ మిశ్రమముగా ఉండును. ఆర్థికపరముగా ఇబ్బందులను అధిగమించి మంచి ఫలితము పొందుదురు. అయిన వారితో ఇబ్బందులు, విరోధములు అనారోగ్య సమస్యలు ఏర్పడును. వృత్తి ఉద్యోగాదులందు కీర్తి ప్రతిష్ఠలు పొందగలరు. నూతన కొనుగోళ్ళ విషయములో నిదానము అవసరము. అధిక శ్రమ పొందుదురు. వ్యవసాయము మంచి ఫలితములిచ్చును. కళాకారులు అన్ని రకముల స్వతంత్ర వృత్తులవారు నూతన ప్రక్రియల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధింతురు. ఉన్నత వృత్తులలో ఉన్నవారు రాణింపు పొందుదురు. రాజకీయముగా ప్రజా శ్రేయస్సుకై పాటు పడెదరు. స్వంత ఆలోచనలతో ఆదాయము పటిష్టము చేసికొందురు

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024

## కన్యారాశి

ఉత్త 2,3,4 పా, హస్త 1,2,3,4 పా,
చిత్త 1,2పా

ఆదాయం :- 5, వ్యయం :- 5,
రాజపూజ్యం :- 2 అవమానం:- 5.

ఈ రాశివారికి ఈ సంవత్సరము సామాన్యముగా ఉండును. వ్యవహార విషయములు ఆలస్యముగ ఫలించును. బంధుమిత్రుల సహకారముండును. ఆరోగ్యము పట్ల శ్రద్ధ అత్యవసరము. ఆర్థికపరమైన సమస్యలుండును. వృత్తి ఉద్యోగాదులందు మన్నన పొందగలరు. స్వంత నిర్ణయములందు పునరాలోచన అవసరము. శుభకార్యాచరణ జరుగును. నూతన కొనుగోళ్ళ విషయములందు నిదానము అవసరం. వ్యవసాయ రంగము సంతృప్తిగా ఉండును. కళాకారులకు ప్రోత్సాహము లభించును. స్వతంత్ర వృత్తుల వారికి శ్రమకు తగ్గ ఫలితముండదు. కంప్యూటర్ రంగము సామాన్య స్థితిలో ఉండును. ఫైనాన్స్ రంగములో ఇబ్బందులేర్పడును. రాజకీయ వ్యతిరేకత కొనసాగును. విద్యార్థులు అధికమైన శ్రమ చేసిన ఫలితము పొందగలరు.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

# RASI PHALALU 2024



## తులారాశి

చిత్త 3,4పా, స్వాతి 1,2,3,4 పా విశా 1,2,3 పా

**ఆదాయం :- 2, వ్యయం :- 8,**
**రాజపూజ్యం :- 1 అవమానం:- 5.**

ఈ రాశి వారికి ఈ సంవత్సరము అనుకూలమైనకాలము. వృత్తి, ఉద్యోగ, వ్యాపారములలో సంతృప్తికరమైన ఫలితములుండును. కుటుంబ పరంగా సంతృప్తి, శుభకార్యాచరణ, స్ధిరాస్తుల కొనుగోలు, అన్ని విషయములందు సానుకూలత ఉండును. వ్యవహార విషయములలో మంచి ఫలితములందును. వ్యవసాయములో ఆదాయము బాగుండును. కళాకారులకు, స్వతంత్ర వృత్తుల వారికి ఆదాయ వనరులు బాగుండును. విద్యార్ధులు పోటీతత్త్వముతో చదివి మంచి ఫలితము సాధింతురు. వ్యాపారపరమైన ఒడిదుడుకులుండును. రాజకీయములలో సమస్యలు ఎదుర్కొందురు. ఉన్నత వృత్తులవారు, కంప్యూటర్, ఫైనాన్స్ రంగములు వృద్ధిబాటలో ఉండును.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024

### వృశ్చికరాశి

విశా 4వ పా అనూ 1,2,3,4పా జ్యేష్ఠ 1,2,3,4 పా

ఆదాయం :- 8, వ్యయం :- 14,
రాజపూజ్యం :- 4 అవమానం:- 5.

ఈ సంవత్సరము ఈ రాశివారికి సామాన్యముగా ఉండును. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులందు వృద్ధి నిరాశాజనకముగా ఉండును. వ్యవహార విషయములలో అప్రమత్తత అవసరము. భాగస్వామ్య వ్యాపారములు అంతగా అనుకూలించవు. ముఖ్యమైన విషయములలో నిర్ణయములు వాయిదా వేయుట మంచిది. అనవసర విషయములకు దూరంగా ఉండుట మంచిది. ఆర్థికంగా బాగుంటుంది. బంధుమిత్రుల సహకారం ఉంటుంది. వ్యవసాయము కలిసి వచ్చును. ఫైనాన్స్ రంగము వృద్ధిలో ఉండును. కళాకారులకు ప్రోత్సాహముంటుంది. స్వతంత్ర వృత్తుల వారికి సామాన్యముగా ఉండును. రాజకీయంగా ఎదుగుదల ఉంటుంది. కంప్యూటర్ రంగము నిరాశాజనకంగా ఉంటుంది. వ్యాపార పరంగా నూతన ప్రయత్నములు చేయవలసి ఉంటుంది.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024

## ధనస్సురాశి

మూల 1,2,3,4 పా, పూ.షాఢ 1,2,3,4
పా ఉ.షాఢ 1వ పా

**ఆదాయం :- 11, వ్యయం :- 5,**
**రాజపూజ్యం :- 7 అవమానం:- 5.**

ఈ సంవత్సరము ఈ రాశి వారికి యోగదాయకము కాగలదు. వ్యవహార విజయము కల్గి సానుకూల ఫలితము పొందగలరు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులందు ఇబ్బందులేర్పడినను అధిగ మింతురు. తలపెట్టిన పనులు మంచి ఫలితములందించును. కుటుంబపరమైన చికాకులను సమర్థ వంతముగా పరిష్కరించుకోగలరు. స్థిరాస్తుల కొనుగోలుకు అవకాశమున్నది. శుభ కార్యాచరణ జరుగును. భాగస్వామ్య వ్యవహారములందు అప్రమత్తత అవసరము. వ్యవసాయదారులకు లాభించును. కళాకారులకు గుర్తింపు కల్గి విశేష ఆదరణ లభించును. విద్యార్థులు అవకాశములను సద్వినియోగము చేసికొని ఉన్నత స్థితికి చేరుకొందురు. ఫైనాన్స్ రంగము, కంప్యూటర్ రంగములు వృద్ధిలో ఉండును. వ్యాపారపరంగా నూతన మార్గములు ఎంచుకొందురు. రాజకీయములో ఉన్నవారు ప్రజాశ్రేయస్సుకై పాటుపడుదురు. స్వతంత్ర వృత్తుల వారికి కొంత ఒడిదుడుకులుండును.

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024



## మకరరాశి

ఉ.షాఢ 2,3,4 పా శ్రవ 1,2,3,4పా
ధని 1,2 పా

ఆదాయం :- 14 వ్యయం :- 14,
రాజపూజ్యం :- 3 అవమానం:- 1.

ఈ రాశి వారికి ఈ సంవత్సరము శుభాశుభ మిశ్రమముగా ఉండును. అనుకోని ప్రయాణ ముల వలన వ్యయ ప్రయాసలు కల్గును. ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరముగా ఉండును. ఆప్తులతో విరోధము లేర్పడును. వ్యవహార విషయములు అపరిష్కృతముగా ఉండును. అనారోగ్య సమస్యలు, ప్రమాదములు, వేదనను కల్గించును. నూతన ప్రయత్నములతో కొంత వృద్ధి సాధించగలరు. వ్యవసాయము లాభించును. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెంచుకోవలెను. కంప్యూటర్ రంగము వృద్ధిలో ఉండును. ఫైనాన్స్ రంగము వార్కి సానుకూల వాతావరణమున్నను ఆదాయము సామాన్యము ఉన్నతమైన వృత్తుల వారికి మంచి అవకాశములుండును. స్వతంత్ర వృత్తుల వారికి, కళాకారులకు సామాన్యముగా ఉండును. అన్ని రకముల వ్యాపారములకు అనుకూలించును.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024

### కుంభరాశి

ధని 3,4పా శత 1,2,3,4 పా పూ.భాద్ర 1,2,3 పా

ఆదాయం :- 14, వ్యయం :- 14,
రాజపూజ్యం :- 6 అవమానం:- 1.

ఈ రాశి వారికి సామాన్యముగా ఉండును. అనారోగ్య సమస్యలు, దూర ప్రయాణములు, వ్యయ ప్రయాసలు అధికముగా ఉండును. ఆర్థికముగా అస్తవ్యస్తముగా ఉండును. వ్యవహార విషయములు జాప్యమగును. శుభ కార్యాచరణ, బంధుమిత్రుల సహకారము ఉండును. నూతనముగా చేయు కొనుగోళ్ళను వాయిదా వేయుట మంచిది. వ్యవసాయ రంగములో సామాన్య ఫలితములుం డును. విద్యార్థులు అమితమైన శ్రద్ధ చూపించినగాని ఫలితము పొందజాలరు. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. స్వతంత్ర వృత్తుల వారికి సామాన్యముగా ఉండును. ఫైనాన్స్ రంగము నిరాశాజనకంగా ఉంటుంది.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును

© 2024 Venkatrama & Co., Official Permission Website - https://venkatramacalendar.com

# వేంకట్రామ అండ్ కో.,

## RASI PHALALU 2024

### మీనరాశి

పూ.భాద్ర 4వ పా,ఉ.భాద్ర 1,2,3,4 పా,
రేవ 1,2,3,4 పా

**ఆదాయం :- 11 , వ్యయం :-5,**
**రాజపూజ్యం :- 2 అవమానం:-4**

ఈ రాశి వారికి ఈ సంవత్సరము సామాన్యముగా ఉండును. అనవసరపు ఖర్చులు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ప్రయాణములతో వ్యయ ప్రయాసలు, పరిష్కారములు దొరకని సమస్యలు, ఆలోచనారాహిత్యముతో చేయు పనుల వల్ల వ్యతిరేక ఫలితములు వీటి వల్ల మానసిక అశాంతి కల్గును. వ్యవసాయము కొంతవరకు లాభించును. ఫైనాన్స్ వ్యాపారము మందకొడిగా ఉండును. కళాకారులు, స్వతంత్ర వృత్తుల వారు రాణింతురు. రాజకీయముగా కొంత అనుకూలము. విద్యార్థులకు కఠోర శ్రమ, మంచి ఫలితము లిచ్చును. కంప్యూటర్ రంగము సామాన్య స్థితిలో ఉండును.

venkatramacalendar.com

అన్ని హక్కులు ప్రకాశకులవి. కాపీ చేసినవారిపై © యాక్ట్ ప్రకారము చర్య తీసుకొనబడును